# నవభూమి హైదరాబాద్

21 అక్టోబర్,2024 సోమవారం|పేజీలు:8

www.epaper.navabhoomi.in


# యాదాద్రికి ఎంఎంటీఎస్!

- ఎంఎంటీఎస్‌కు మార్గం సుగమం
- 'ఘట్‌కేసర్-యాదాద్రి' రైల్వేలైన్‌లో ముందడుగు
- టెండర్లు పూర్తి, త్వరలో పనుల ప్రారంభం
- వెల్లడించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- తగ్గనున్న రవాణా, ప్రయాణ భారం




**యాదాద్రి-నవభూమిబ్యూరో:** యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకు నే భక్తులకు కేంద్ర ప్రభుత్వం తీపికబురు చెప్పింది. ఘట్‌కేసర్ నుంచి రాయగిరి(యాదాద్రి) రైల్వేస్టేషన్ వరకు ఎంఎంటీఎస్ (హైదరాబా ద్ మల్టీ మోడల్ ట్రాన్స్‌ఫోర్ట్ సిస్టం) సేవలను పొడగిస్తామని, అందుకు సంబంధించిన టెండ ర్ల ప్రక్రియ పూర్తయిందని ఆదివారం కేంద్ర మంత్రి చర్లపల్లిలో నూతనంగా నిర్మించిన టెర్మినల్ ప్రారంభంలో వెల్లడించారు. దీంతో త్వరలో ఎంఎంటీఎస్ పనులు ప్రారంభంకానున్నాయి.

ఎంఎంటీఎస్ సేవల విషయం ఏడేళ్లుగా పెండింగ్‌లో ఉండగా, టెండర్లు పూర్తికావడంతో పనులు ముందుకు సా గనున్నాయి. యాదాద్రితో పాటు కొమరవెల్లి మల్లన్న ఆలయానికి సమీపంలో నూతన రైల్వే స్టేషన్ నిర్మాణం చేపట్టనున్నారు. రైల్వేస్టేషన్ల ఆధునికీకరణ పూర్తయ్యాక యాదాద్రికి, కొమురవెల్లికి ప్రత్యేక ట్రైన్లు నడవనున్నాయి. యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్ రైల్‌ను నడపాలని భక్తులు కొన్నేళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణం, విస్తరణ పనులు 2016 లో ప్రారంభమయ్యాయి. భక్తుల కోసం ఘట్‌కేసర్ వరకు ఉన్న ఎంఎంటీఎస్ సేవలను రాయగిరి రైల్లేస్టేషన్ వరకు విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో రైల్వేలైన్ నిర్మాణానికి 2016-17లో రూ.330కోట్లతో ప్రతిపాదనలు రూపొందించింది. రెండోదశ విస్తరణ సమగ్ర అంచనా వ్య యానికి అప్పటి ప్రభుత్వం సూత్రపాయంగా అంగీకారం తెలిపింది. ఎంఎంటీఎస్ విస్తరణకు అయ్యే ఖర్చులో మూ డింట రెండోవంతు వ్యయం భరించేందుకు రాష్ట్ర ప్రభు త్వం ముందుకు వచ్చింది. అయితే గత రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో విస్తరణ పనుల ను రైల్వేశాఖ పెండింగ్‌లో పెట్టింది. ప్రస్తుతం మౌలాలి నుంచి ఘట్‌కేసర్ వరకు ఎంఎంటీఎస్ కొనసాగుతుండగా, అక్కడి నుంచి యాదాద్రికి కొత్తగా మూడోలైన్ ఏర్పాటుచేయాల్సి ఉంది. భక్తుల సౌకర్యార్థం ఘట్‌కేసర్-రాయగిరి వర కు ఎంఎంటీఎస్‌ను విస్తరించాలని ఈ ప్రాంత ప్రజాప్రతినిధులంతా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. చివరికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ వాటా లేకుండానే ఎంఎంటీఎస్ సేవలు విస్తరిస్తామని 2023లో ప్రకటించింది. దీంతో ఈ సేవల విస్తరణపై అడుగు ముందుకు పడింది. భూసేకరణకు నోటిఫికేషన్ జారీచేసింది. భూసేకరణ పూర్తి కాగానే రైల్‌వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌బీఎన్‌ల్) ద్వారా పనులు చేపట్టనున్నారు.

**మార్గం సుగమం**

యాదగిరిగుట్టకు భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. సికింద్రాబాద్ నుంచి ఖాజీపేట్ వైపు ఇప్పటివరకు రెండు లైన్ల మా ర్గం మాత్రమే ఉంది. ఇటు నుంచి ఉత్తర భారతదేశంతో పాటు విజయవాడ, గుంటూరు, విశాఖ పట్నం వైపు వెళ్లే రైళ్లతో స్టేషన్లు కిటకిటలాడుతుం టాయి. ఈ నేపథ్యంలో యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి భక్తులను దృష్టిలో పెట్టుకుని ఎంఎంటీఎస్ సేవలు విస్తరించేందుకు కేంద్ర రైల్వేశాఖ ముందుకు వచ్చింది. దీంతో ఘట్‌కేసర్-రాయగిరి వరకు ఎంఎంటీఎస్ మూడో రైల్వేలైన్ నిర్మాణం ఏడేళ్లుగా పెండింగ్‌లో ఉండగా, ఈ పనుల ప్రారంభానికి మార్గం సుగమమైంది. సౌత్‌సెంట్రల్ రైల్వే అధికారులు రూపొందించిన ప్రతిపాదనల ప్రకారం మొత్తం 33కిలోమీటర్లకు సుమారు 60ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. రైల్వే లైన్ ఏర్పాటుచేయాలంటే భూసేకరణ ప్రధానం. ఘట్‌కేసర్ నుంచి రాయగిరి వరకు భూసేకరణ చేపట్టేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. రైల్వేలైన్ బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామం నుంచి ప్రారంభమవుతుంది. బీబీనగర్, భువనగిరి మండలాల పరిధిలోని పలు గ్రామాల మీదుగా ఈ రైల్వే మార్గం ఏర్పాటు కానుంది. ఎంఎంటీఎస్ రైల్వేలైన్‌తో వ్యవసాయ భూములు, ప్లాట్లు కోల్పోనున్న బాధితులకు పరిహారంపై కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

**తగ్గనున్న ప్రయాణ, రవాణా భారం**

స్వామివారిని ప్రతీ రోజు వేల సంఖ్యలో భక్తులు దర్శించుకొని మొక్కు చెల్లిస్తున్నారు. రాష్ట్ర రాజధానికి కూతవేటు దూరంలో ఉన్న ఈ పుణ్యక్షేత్రానికి నగరం నుంచే ఎక్కువ మంది భక్తులు వస్తుంటారు. ప్రస్తుతం రోడ్డు మార్గంలోనే భక్తులు ఇక్కడికి వస్తుండగా, నగరంలో విపరీతమైన ట్రాఫిక్ కారణంగా గంటన్నరకు పైగానే సమయం హైదరాబాద్ నగరం దాటేందుకే పడుతోంది. నగరం దాటిన తర్వాత మరో రెండుగంటలు, మొత్తంగా నాలుగైదు గంటలు ప్రయాణానికే పోతోంది. బస్సుల్లో, ప్రైవేట్ వాహనాల్లో అధిక మొత్తం చార్జీలు వసూలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎంఎంటీఎస్ సేవ లను విస్తరించనుండటంతో భక్తులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. రవాణా భారంతోపాటు దూరం కూడా తగ్గనుంది. ప్రస్తుతం మౌలాలి నుంచి ఘట్‌కేసర్ వరకు 21కిలోమీటర్ల మేర కొత్తగా రెండు ఎంఎంటీఎస్ లైన్లు అందుబాటులోకి వచ్చాయి. ఘట్‌కేసర్ నుంచి మరో 33కిలలోమీటర్లు మేర కొత్తలైన్ ఏర్పాటుచేస్తే హైదరాబాద్ నగరం నుంచి కేవలం రూ.20 టిక్కెట్‌తో గంటలోపే యాదాద్రికి చేరుకునే అవకాశం ఉంది.

### జీవో 317పై తుది నివేదికను సీఎం రేవంత్‌రెడ్డికి

# అందజేసిన కేబినెట్ సబ్ కమిటీ

**హైదరాబాద్-నవభూమి:** జీవో 317పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ వేగం పెంచింది. కమిటీ రూపొందించిన నివేదిక పత్రాలను సీల్డ్ కవర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి అందజేసింది.

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన సభ్యులు, మంత్రులు డి.శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, పలువురు మేధావులతో కలిసి సుదీర్ఘంగా చర్చించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల అభిప్రాయాలను వినతుల రూపంలో ప్రత్యక్షంగా, వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులను కేబినెట్ సబ్ కమిటీ స్వీకరించింది. సమస్యల పరిష్కారానికి కేబినెట్ సబ్ కమిటీ వివిధ శాఖల ఉన్నతాధికారులతో పలు దఫాలుగా సమీక్షలు నిర్వహించి తుది నివేదిక పత్రాలను రూపొందించింది. ఈ నివేదిక పత్రాలను ఈ రోజు సీల్డ్ కవర్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి దామోదర రాజనర్సింహాతో కలిసి అందజేసింది.



### త్యాగాలు చయకుండా గొప్ప నాయకులం కాలేం: సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్-నవభూమి:** జీవితంలో రిస్క్ లేకుండా గొప్ప విజయాలు సాధించలేమని.. త్యాగాలు చేయకుండా గొప్ప నాయకులం కాలేమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మంచి లీడర్ కావాలంటే ధైర్యం, త్యాగం ఉండాలని చెప్పారు.ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)లో నిర్వహించిన లీడర్‌షిప్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు."మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, మన్మోహన్‌సింగ్, పీవీ నరసింహారావు సహా ఎంతోమంది నాయకులు మనందరికీ ఆదర్శం. నాయకత్వ లక్షణాలను వారి నుంచే నేర్చుకున్నాను. నాయకులు డబ్బు, సమయం, వ్యక్తిగత జీవితం.. ఇలా అన్నీ త్యాగం చేయాలి. మంచి లీడర్ కావాంటే ధైర్యం, త్యాగం ఉండాలి. సిగ్గుపడకుండా ప్రజలతో మమేకమవ్వాలన్నారు.

# రివర్స్ స్కేటింగ్‌లో రికార్డు

## ఆకట్టుకున్న బాలిక కూచిపూడి ప్రదర్శన

**నారాయణగూడ-నవభూమి:** ఇరవై అయిదు దేశభక్తి గీతాలు.. నడుముకు 20 కిలోల బరువుతో 25 నిమిషాల పాటు 'రివర్స్‌లో స్కేటింగ్' చేస్తూ..కూచిపూడి నాట్య ప్రదర్శనిచ్చి 10 ప్రపంచ రికార్డులు సొంతం చేసుకుందీ పన్నెండేళ్ల కట్ట సమన్వితరెడ్డి. ఆదివారం రాత్రి పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీలో స్పందన నృత్యకేళి స్కూల్ ఆఫ్ డ్యాన్స్ వ్యవస్థాపకుడు డా.నామని రవికుమార్ ఆధ్వర్యంలో పది ప్రపంచ రికార్డుల ప్రతినిధి డా.లయన్.కె.వి.రమణారావు పర్యవేక్షణలో ఈ ప్రయత్నం విజయవంతమైంది. సమన్వితరెడ్డి చేతిలో దీపాలు పట్టుకొని, 25 నిమిషాల పాటు నిర్విఘ్నంగా ప్రదర్శనిచ్చింది. ఈ సందర్భంగా కె.వి.రమణారావు, విశ్వగురు వరల్డ్ వ్యవస్థాపకుడు డా.ఎస్.రాంబాబులతో కలిసి రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కోలేటి దామోదర్‌గుప్తా పది రికార్డుల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో విద్యావేత్త డా.అస్మా షాహెదా, స్పందన ఛారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి డా.కుప్ప శ్రీకాంత్‌గౌడ్, దైవజ్ఞశర్మ, మాతృదేవోభవ అన్నదానాశ్రమం వ్యవస్థాపకుడు గట్టు గిరి అభినందించారు. దర్శకుడు ఆడ్ల సతీష్‌కుమార్ వ్యాఖ్యానం చేశారు.



# హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు నిరసనగా బౌరంపేట్ సింహపురి కాలనీలో ర్యాలీ



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 20:(నవభూమి ప్రతినిధి):** భౌరంపేట్ సింహపురి కాలనీలో ఇటీవల కాలంలో హిందువులు హిందు దేవాలయాలు నందు దేవతామూర్తులపై దాడులు జరగడం మరియు దాడులకు నిరసనగా ర్యాలీ చేసిన హిందువులపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశంగా లాఠీ ఛార్జ్ చేసిన ప్రభుత్వ వైఖరికి నిరసనగా హిందూ చైతన్య యాత్ర కార్యక్రమం చేయడం జరిగింది.జాగో హిందూ జాగోగడపలోనే కులం గడపదాటితే హిందువులం సనాతన ధర్మాన్ని కాపాడుకోవడానికి కదలి రారా హిందూ సోదరా.

# అయ్యప్పను కొలవడంతో ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయి : ఎమ్మెల్యే కేపీ వివేకానంద్






**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 20:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి శ్రీనివాస్ నగర్ నందు నిర్వహించిన అయ్యప్ప స్వాముల అన్న దాన కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై హరిహర సుతుడైన అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ హరిహర సుతుడైన అయ్యప్పను కొలవడం ద్వారా ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు చేకూరుతాయన్నారు. అనంతరం అయ్యప్ప మాలదారులకు ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమానికి ప్రారంభించారు. ఈ ఉన్న కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ కోలన్ చంద్ర శేఖర్ రెడ్డి గురుస్వామి, శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు నాగార్జున స్వామి లాలు స్వామి ఆలయ కమిటీ సభ్యులు ఇంద్రకుమార్ దేవ్, ఉంగరాల స్వామి, వెంకట్ రెడ్డి, దీపక్, హరి,యువ నాయకులు ఆనంద్ రెడ్డి, మాలధారణ స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని ఆత్మహత్య

**మూసాపేట-నవభూమి:** కళాశాల వసతి గృహంలో కుమార్తెను దించి ఇంటికి బయలుదేరిన ఆ కుటుంబికులు ఇల్లు చేరకముందే పిడుగులాంటి వార్త అందింది. దీంతో దారి మధ్యలోంచే తిరిగి వచ్చి కుమార్తె మృతదేహాన్ని చూసి హతాశులయ్యారు.బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం సాయంత్రం ఈ ఘటన జరిగింది. సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం నాగిరెడ్డిపల్లికి చెందిన దంపతులకు ముగ్గురు కుమార్తెలు. రెండో కుమార్తె (16) బాచుపల్లి చౌరస్తాలోని నారాయణ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. వసతి గృహంలో ఉండటంపై అనాసక్తితో ఉంటున్నట్లు తెలుస్తోంది.కొద్ది రోజులుగా ఇంట్లో ఉంటున్న ఆమెను ఆదివారం సాయంత్రం కారులో తీసుకొచ్చి కుటుంబ సభ్యులు వసతి గృహం వద్ద దించి వెళ్లారు. ఆ సమయంలో ఇంటికి బయలుదేరిన వారిని ఆమె ఆనందంగా సాగనంపింది. దీంతో వారు వచ్చిన కారులోనే తిరిగి ప్రయాణమయ్యారు. అయితే సగం దూరం వెళ్లగానే హాస్టల్ నిర్వాహకులు ఆ విద్యార్థిని ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఫోన్ చేసి చెప్పారు.

# బారాస మీకు అండగా ఉంటుంది

## ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి:** కొత్తపేట డివిజన్ పరిధిలోని జనప్రియ అవెన్యూ ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి వినతి మేరకు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ నివాసం వుంటున్నాము అని తెలిపారు.మా యొక్క కాలనీ మూసినది ఒడ్డు నుంచి దాదాపు 150 మీటర్ల దూరం ప్రహరీ గోడ ఉంటుంది అని తెలిపారు.దాదాపు 280 కుటుంబాల వారము దాదాపు 1000 మంది మధ్య తరగతి వారు నివసించడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే అన్ని రకాల అనుమతులు తీసుకోవడం జరిగింది అని తెలిపారు.మరియు మేము ప్రభుత్వనికి ప్రాఫర్టీ టాక్స్ లు,కరెంటు బిల్లులు లక్షలల్లో కట్టడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే ఇప్పటికి కొన్ని ఇండ్ల మీద బ్యాంకు లోన్స్ కూడా కట్టడం జరుగుతుంది అని తెలిపారు.ప్రస్తుతం మా అపార్ట్మెంట్లు ఎఫ్.టీ.ఎల్ మరియు బఫర్ జోన్స్ నందు ఉన్నాయని మీ యొక్క అపార్ట్మెంట్లు కూల్చివేయడం జరుగుతుంది అని ప్రచారం జరుగుతోందని ఆవేదన వ్యక్తంచేశారు.కావున మీరే న్యాయం చేయాలని కోరారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ భారస పార్టీ మీకు ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.మీరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.ఇక్కడ నివసించే కాలనీవాసులు ఎవరు భయభ్రాంతులకు గురి కావద్దని,ఇక్కడ ఇండ్లను కూల్చాలంటే మమ్ములను దాటుకొని రావాల్సి వస్తుందని,నేను మీకు ఎలాంటి హాని జరగనివ్వనని,నేను మీకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.ఇక్కడి ప్రజలు 1964 సంవత్సరం వరకు మూసినీళ్లను త్రాగేవారని, రాను రాను మురికి కుపంగా మారిందని,నేను ఎమ్మార్డీసీఎల్ చైర్మన్గా ఉన్నప్పుడు మూసి ప్రక్షాళన కార్యక్రమాన్ని 2020 లో ప్రారంభించామని,మూసి బెడ్లపై కొన్ని వేల కోట్ల రూపాయలతో 32 ఎస్టిపి ప్లాంట్లను ఏర్పాటు చేశామని,అవి ఇప్పుడు పూర్తి అయ్యాయని తెలిపారు.ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతాం అంటే మేము ఒప్పుకోమని తెలిపారు.లేకపోతే ఇక్కడ ప్రజలకు మేము అండగా ఉండి కూల్చివేతలు అడ్డుకుంటాం అని తెలియజేశారు.ఇది ప్రజల సమస్య కాబట్టి అన్ని పార్టీలు కలిసికట్టుగా పోరాడుధామని పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్,ఉదయ్ గౌడ్,పులికంటి వెంకట్ మరియు పలువురు నాయకులు,కాలనీవాసులు పాల్గొన్నారు.

# దేవాలయాల జోలికి వస్తే ఖబడ్దార్

## కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి:** సికింద్రాబాద్ కుమ్మరిగూడ ముత్యాలమ్మ అమ్మవారిని కాళ్లతో తన్ని అవమానించిన నిండితున్ని కఠినంగా శిక్షించాలని, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన హిందువుల పైన పోలీసులు అత్యుత్సాహంతో చేసినా లాఠీఛార్జిని తీవ్రంగా ఖండిస్తూ హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హయత్ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిజెపి శ్రేణులతో కలిసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 రోజులుగా హిందువుల పట్ల హిందూ దేవీ దేవతల పట్ల విద్వేషాలు రెచ్చగొడుతూ నగరంలో మీటింగ్లు పెట్టుకుంటే ఇంటిలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తుందని..? గతంలో హైదరాబాద్ లో జరిగిన ఉగ్రదాడులను మర్చిపోయారా.? లా అండ్ ఆర్డర్ కాపాడే బాధ్యత ప్రభుత్వానిది.. ప్రభుత్వం కళ్ళు కప్పి , పక్కన ఉన్న మసీదులో 30 మందికి పైగా విద్వేషపూరితమైన శిక్షణ ఎలా, ఇచ్చారన్న విషయంపై విచారణ జరపకుండా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న హిందువుల పైన లాఠీఛార్జ్ చైయడం అమానుషమని, కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వచ్చిన ముఠా వివరాలు బయటపెట్టి, కఠిన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేసారు. ఇకపై దేవాలయాలపై ఎలాంటి దాడులకు పాల్పడిన ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు..ఈ కార్యక్రమం లో మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ , జిల్లా ఎస్ సి మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ బీజేపీ డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప డివిజన్ ప్రధాన కార్యదర్శులు సంఘీ అశోక్ గోవింద చారి ఇతర బీజేపీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,వివిధ హిందూ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# పెద్దమ్మ తల్లి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 20:(నవభూమి ప్రతినిధి)** సుభాష్ నగర్ డివిజన్ ఎస్వి కో-ఆపరేటివ్ సొసైటీ నందు శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి చల్లని చూపు, దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు బలరాం రెడ్డి, అడప శేషు, ఇస్మాయిల్, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అధ్యక్షులు, ఆలయ కమిటీ సభ్యులు శివ నారాయణ్, దుబాయ్ శ్రీను, శివప్రసాద్, శ్రీను, జనార్ధన్ రెడ్డి, నరేందర్, రాజు, భద్రయ్య, విశ్వేశ్వరరావు, బుజ్జి, నాయుడు, సత్య, గిరి తదితరులు పాల్గొన్నారు.






# కొంపల్లిలో నందకా అడ్వాన్స్ సర్జరీ సెంటర్‌ను ప్రారంభించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్






**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 20:(నవభూమి ప్రతినిధి)** కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ నందకా అడ్వాన్స్ సర్జరీ సెంటర్" ను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రారంభించారు..ఈ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.నేటి రోజులలో అడ్వాన్స్ టెక్నాలజీతో సర్జరీలు మరింత సులభతరంగా మారాయని, చికిత్స పొందుతున్న వ్యక్తి కూడా వేగంగా రికవరీ అయ్యేందుకు అడ్వాన్స్ టెక్నాలజీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రతిపక్ష నేత మధుసూదన చారి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్ మల్లా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, జిహెచ్ఎంసీ కార్పొరేటర్లు, మున్సిపల్ వార్డ్ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా విభాగం నాయకురాలు, అనుబంధ సంఘాల నాయకులు - సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గేమ్ టైం బాక్స్ క్రికెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్






**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 20:(నవభూమి ప్రతినిధి)** సుభాష్ నగర్ డివిజన్ సూరారం నందు నూతనంగా ఏర్పాటు చేసిన గేమ్ టైం బాక్స్ క్రికెట్ ను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు వారాల వినోద్, రాజ్ కుమార్, మక్సూద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవా రంగంలో కృషి చేసిన డాక్టర్ మణి మణి ఆనంద్ కుమార్‌కు అవార్డ్





**ఖైరతాబాద్‌, అక్టోబరు 20 (నవభూమి ప్రతినిధి):** రవీంద్ర భారతి హైదరాబాద్ లో జరిగిన ఈ కార్యక్రమం వివరాలు ప్రగతి ఫౌండేషన్ జి.సి.ఎస్ వల్లూరి ఫౌండేషన్ సంయుక్త గా నిర్వహించిన 1931-2024- (93) సంవత్సరాల మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మహాత్మా గాంధి జయంతి వేడుకల సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం లో ప్రత్యేక అవార్డు భారత విభూషణ్ పురస్కార్ 2024 వివిధ సామాజిక సేవా రంగంలో నిస్వార్థంగా చెస్తుతున విశిష్ట సేవలను గుర్తించి మహబబ్ నగర్ జిల్లాకు చెందిన రక్త దాత అన్న దాత సామాజిక సేవ కార్యకర్త బడుగు బలహీన వర్గాల వారికి అనాధ బాల బాలికల కు మానసిక వికలాంగుల కు వృద్ధుల కు రోడ్ సైడ్ నిర్భాగ్యలకు నిరాశుయులకు అందిస్తున్న నిస్వార్థ సేవలను గుర్తించిన సంస్థ వారు శ్రీ లక్ష్మీనారాయణ స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మణి మణి ఆనంద్ కూమార్ కి డా ఏ పి జె అబ్దుల్ కలాం భారత్ విభూషణ్ పురస్కారం2024 అవార్డు తో పాటుఘనంగా సన్మానం సత్కారం ప్రముఖుల చేతుల మీదుగా పొందడం జరిగింది.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డా మణి మణిఆనంద్ కుమార్.మాట్లాడుతూ మిస్సైల్ మన్ అని పిలువబడే మాజీ రాష్ట్ర పతి డాక్టర్ ఎ పి జే అబ్దుల్ కలామ్ భారత దేశం గర్వించె వ్యక్తి వారి జయంతి ఉత్సవాల లో ఈ భారత్ విభూషణ్ పురస్కారం తీసుకోవడము చాలా సంతోషకరమైనదిగా భావిస్తు .సమాజంలో నా చుటు ఉండే నిరుపేదలకు నిరాశయులకు నిస్వార్థతంగా సేవలను అందిస్తానని వారి అడుగు జాడలో నడుస్తూ భావి తరాల వారికి ఒక చక్కటి సందేశం ఇవ్వాల్సిన బాధ్యత మన అదరిపైన ఉన్నది అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సంస్థ ఫతినిధులు శ్రీనివాస రాజు ప్రగతి ఫౌండేషన్ సంస్థ వారు మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాజి క్రేదర మంత్రి వర్యులు సముద్రరాలా వేణుగోపాలా చార్యులు దైవాఘన శర్మ ప్రముఖలు కళాకారులు సాంస్కృతిక నృత్య సేవాసంస్థ ల వారు ఈ కార్యక్రమం లో వివిధ రంగంలా వారు విశిష్ట సేవలదిస్తున పాల్గొన్నారు అవార్డు.గ్రహీత లు సంస్థ వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియ జేశారు.

# బాచుపల్లి ఘనంగా గ్యార్మీ ఉత్సవాలు





**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 20:(నవభూమి ప్రతినిధి)**బా,చుపల్లి రాజీవ్ గాంధీ నగర్ లో మైనారిటీ ఉపాధ్యక్షులు సలీం ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యార్మీ షరీఫ్ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీక గ్యార్మి ఉత్సవాలు అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆగం రాజు, నాయకులు నబీ, ఖాన్ సాబ్, మక్సుద్ అలీ, సాంబ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్యార్మీ ఉత్సవాలలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 20:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లి ఇందిరమ్మ కాలనీలో గ్యార్మీ ఉత్సవాలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో బి బ్లాక్ ప్రెసిడెంట్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, పరశురామ్ గౌడ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యా కమిషన్ సభ్యురాలుగా ఎన్నికైన జ్యోత్స్నశివారెడ్డి, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడుగా సుదర్శన్ రెడ్డిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్





కుత్బుల్లాపూర్, అక్టోబర్ 20:( నవభూమి ప్రతినిధి) విద్యా కమిషన్ సభ్యురాలిగా నియామకమైన కందాడి జ్యోత్స్నా శివారెడ్డి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జ్యోత్స్నా శివారెడ్డికి,పిసిసి కార్మిక విభాగం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన సుదర్శన్ రెడ్డికి కూన శ్రీశైలం గౌడ్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## సెంట్రల్ టెలికాం బోర్డ్ మెంబెర్ బైండ్ల కుమార్ నియామకం



**ఖైరతాబాద్, అక్టోబరు 20 (నవభూమి ప్రతినిధి):** భాజపా జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్ కేంద్ర ప్రభుత్వం టెలికం బోర్డు మెంబర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది ఈ యొక్క నియమాక పత్రమును మెదక్ పార్లమెంట్ సభ్యులు భారతీయ జనతా పార్టీ పార్లమెంటరీ బోర్డు కమిటీ మెంబర్ యం.రఘునందన్ రావు ఈ యొక్క నియమాక పత్రాన్ని వారి చేతుల మీదుగా అందజేయడం ఈ సందర్భంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు ఎం రఘునందన్ రావు మాట్లాడుతూ, పార్టీ కోసం ఎన్నో సంవత్సరాల నుండి నమ్మిన సిద్ధాంతం కోసం పార్టీ గెలుపు కోసం నిరంతరం పనిచేస్తున్న కార్యకర్తలను పార్టీ గుర్తించి బైండ్ల కుమార్ ను టెలికం బోర్డు మెంబర్ గా నియామకం చేసినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.

## ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌కు గురై మృతి చెందిన ఎలక్ట్రిషన్ కార్మికుడి కుటుంబానికి నష్టపరిహారం అందజేసిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 20:(నవభూమి ప్రతినిధి),** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన ఎలక్ట్రిషన్ కార్మికుడి కుటుంబానికి ఈరోజు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేట్ బషీరాబాద్ లోని క్యాంప్ కార్యాలయంలో నష్టపరిహారం అందజేశారు. మెదక్ జిల్లా చేగుంట మండలానికి చెందిన పాండ్యాల రాజా గౌడ్, భార్య నవ్యతో కలిసి బ్రతుకుదెరువు నిమిత్తం నగరానికి వచ్చి కుత్బుల్లాపూర్ లోని పద్మా నగర్ ఫేస్ -2 లో నివాసం ఉంటున్నారు. అయితే ఇంట్లోని గోడలకు కరెంటు సప్లై అవుతుందని ఇంటి యజమాని ఏదులకంటి సురేఖ ద్వారా తెలుసుకున్న రాజా గౌడ్ విద్యుత్ సప్లై ను చెక్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కు గురై మరణించారు. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి విద్యుత్ అధికారులతో మాట్లాడి ప్రభుత్వం ద్వారా 5.00 లక్షల రూపాయలను మంజూరు చేయించి ఈరోజు మృతుడు పాండ్యాల రాజా గౌడ్ భార్య నవ్యకు నష్టపరిహారం చెక్కును అందజేశారు.

## శ్రీ ఎమ్ కే చిట్ ఫండ్స్ 2వ వార్షికోత్సవము ఘనంగా నిర్వహణ





## ఘనంగా శ్రీ ఎమ్‌కే చిట్ ఫండ్స్ 2వ వార్షికోత్సవం

**ఎల్‌బి నగర్ నవభూమీ ప్రతినిధి** :ఎల్ బి నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి చంపాపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్ సినీ హీరో: ఆకాశపురి హాజరుఖర్మన్ ఘట్ లో ఎమ్ కే చిట్ ఫండ్స్ 2వ వార్షికోత్సవ ము ఆదివారం ఘనంగా నిర్వాహన ఈ కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ ప్రెసిడెంట్ ముడుపు రాజిరెడ్డి టిఆర్ఎస్ యూత్ నాయకులు రవి ముదిరాజ్ హనుమాన్ టెంపుల్ మాజీ డైరెక్టర్ చౌగొనిమల్లేష్ గౌర శ్రీనివాస్ పార్టీలకు అతీతంగా హాజరు గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ పొదుపు ప్రతి మానువుడికి అవసరం ఆ పొదుపు ఈ చిట్ ఫండ్ లొ చేయండి లక్ష అధికారులు కాండీ చిన్న ఉగ్యోగాలు చేసే వారి నుండి పెద్ద ఉద్యోగం చేసే వారికి మంచి అవకాశం ఉంటుంది మేనేజర్ కుందేళ్ళ మహేష్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ చిట్ ఫండ్ గవర్నమెంట్ సూచనల ప్రకారం మా చిట్ ఫండ్ పని చేస్తుంది కస్టమర్స్ కి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి ఆశీర్వాదంతోటి రెండవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతా ఉంది అని తెలియజేశారు మా దగ్గర ఒక లక్ష రూపాయల నుండి 50 లక్షల వరకు గ్రూప్స్ అందుబాటులో ఉన్నాయి అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కిషోర్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహం ధ్వంసం కేసులో ఇద్దరి అరెస్ట్

**హైదరాబాద్-నవభూమి:** సికింద్రాబాద్ బంద్ సందర్భంగా పోలీసులపై రాళ్లదాడి, ఆర్టీసీ బస్సులకు నష్టం జరగడానికి కారకులైన వారిని గుర్తిస్తున్నారు. ఈ ఘటనలపై మార్కెట్, గోపాలపురం పోలీసులు 4 కేసులు నమోదు చేసి 8మందిని అదుపులోకి తీసుకున్నారు. ఈనెల 14న కుమ్మరిగూడలోని ఆలయంలో విగ్రహాన్ని ముంబయికి చెందిన సల్మాన్ ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. సల్మాన్ ఈనెల ఒకటిన సికింద్రాబాద్ మెట్రో పోలిస్ హొటల్‌లో ఇంగ్లిష్ హౌస్ ఆఫ్ అకాడమీ పేరిట ముంబయికి చెందిన మున్వర్‌జామా నిర్వహిస్తున్న వ్యక్తిత్వవికాస శిక్షణలో పాల్గొనేందుకు వచ్చాడు. అక్కడి తరగతుల్లో విద్వేషపూరిత ప్రసంగాలతో ప్రభావితమైన సల్మాన్ 14న విగ్రహం ధ్వంసం చేసినట్టు గుర్తించిన గోపాలపురం పోలీసులు వ్యక్తిత్వ వికాస నిపుణుడు మున్వర్‌జామా, హొటల్ యజమాని రషీద్, మేనేజర్ రహ్మాన్ అహ్మద్‌పై కేసు నమోదు చేశారు. రషీద్, రహ్మాన్‌లను అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడు మున్వర్‌జామాను పట్టుకునేందుకు పోలీసు ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టాయి. పలు నగరాలు, పట్టణాల్లో ఐదేళ్లుగా ఇతడు తరగతులు నిర్వహిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. అనుమతి లేకుండానే బంద్ నిర్వహించినట్టు ఉత్తరమండలం డీసీపీ సాధన రష్మిపెరుమాళ్ తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి: ఎమెల్సీ శంభీపూర్ రాజు







**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 20:(నవభూమి ప్రతినిధి)**ప్ర,జా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, సంఘ సభ్యులు ఈరోజు శంభిపూర్కార్యాలయంలోమర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు..

## తెలుగు విశ్వవిద్యాలయం నూతన ఉపాధ్యక్షులుగా ఆచార్య నిత్యానందరావు ఉపాధ్యాక్షులుగా బాధ్యతల స్వీకరణ



**హైదరాబాద్, అక్టోబర్ 20, నవ భూమి ప్రతినిధి.:** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా నూతన ఉపాధ్యక్షులుగా వెలుదండ నిత్యానందరావు పదవీ బాధ్యతలను స్వీకరించారు ఆదివారం నాడు నాంపల్లి లోని విశ్వవిద్యాలయం తన చాంబర్లో ఉపాధ్యక్షులుగా 12వ ఉపాధ్యక్షులుగా స్వీకరించారు. అనంతరం రిజిస్టర్ ఆచార్య రమేష్ బట్టు పుష్పగుచ్ఛాన్ని అందజేశారు ఈ సందర్భంగా నిత్యానందరావు యూనివర్సిటీకి సంబంధించిన దస్త్రాలపై సంతకాలు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయానికి గతంలో గురు స్థానంలో ఉన్న ఎందరో ప్రముఖులు ఉపాధ్యాయులుగా పనిచేశారని వారు యూనివర్సిటీకి మంచి గుర్తింపు తీసుకురావడం జరిగిందని తాను కూడా ఒక అదృష్టంగా భావించి విశ్వవిద్యాలయం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు సిబ్బంది సహకారంతో యూనివర్సిటీకి ప్రగతివైపు తీసుకువెళ్లడానికి శ్రమిస్తానని ఆయన అన్నారు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్టర్ ఆచార్య గౌరీ శంకర్ ఆచార్య చెన్నకేశవరెడ్డి డాక్టర్ చెన్నయ్య అభినందించి ప్రసంగించారు ఈ కార్యక్రమంలో ఆచార్య బాబురావు ఆచార్య కోట్ల హనుమంతురావు ఏఎన్ జగదీశ్వర్ డాక్టర్ రత్నశ్రీ డాక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారుఘ

## బిజెవైఎమ్ నాయకుడు సాయిని పరామర్శించిన ఎంపి ఈటెల

### కార్యక్రమాల్లో పాల్గొన్న వడ్డే పల్లి రాజేశ్వరరావు, స్థానిక బీజేపీ నేతలు



**కూకట్‌పల్లి, అక్టోబర్ 20, (నవభూమి ప్రతినిధి) :** శాంతియుతంగా నిరసన తెలుపుతున్న హిందూ సంఘాలపై పోలీసులు లాఠీచార్జీ చేయడం అమానుషమని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయం పై దాడికి నిరసనగా శనివారం సికింద్రాబాద్ బంద్ లో భాగంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న హిందూ సంఘాలపై పోలీసుల అత్యుత్సాహంతో జరిపిన లాఠీఛార్జ్ లో ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ బి.జె.వై.ఎమ్ నాయకుడు సాయి తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు లు సాయి ఇంటికి వెళ్ళి పరామర్శించారు. అనంతరం ప్రభుత్వం యొక్క తీరును ఎండకడుతూ దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు, హర్షణ పల్లి సూర్యారావు, బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షుడు సంతోష్ గౌడ్, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయంలో బోర్ మోటార్‌ను ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు






**కూకట్ పల్లి, అక్టోబర్ 20, (నవభూమి ప్రతినిధి) :** ప్రజల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. ఆదివారం ఇంద్ర నగర్ బస్తీ లోని హనుమాన్ ఆలయంలో బస్తీ వాసుల కోరిక మేరకు బోర్ వేయించి ఆదివారం ఆయన పాల్గొని బోర్ మోటార్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంద్రనగర్ బస్తి వాసుల నీటి కష్టాలను దూరం చేసినందుకు బస్తి వాసులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కి ధన్యవాదాలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. తాము అడుగగానే మన్నించి మాకు సహాయం చేసినటువంటి వడ్డేపల్లి రాజేశ్వరరావు కి రుణపడి ఉంటామని బస్తి వాసులు తెలియజేశారు.

# ఘనంగా పద్మశాలి దసరా మేళా

### హాజరైన టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్





**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :** పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్ ఆధ్వర్యంలో ఆటోనగర్ లోని హరిణ వనస్థలి అనన్య ఏకో టూరిజం పార్కులో నిర్వహించిన పద్మశాలి దసరా మేళా కార్యక్రమానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కీ గౌడ్ హాజరయ్యారు ఈ సందర్భంగా మధుయాష్కీ ని సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ గీతా , నేత తదితర బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ ఏకమైనప్పుడే రాజ్యాధికారం సాధ్యమన్నారు రాజ్యాధికారం సాధన ద్వారానే బడుగు వర్గాల అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు స్వాతంత్ర సమరయోధుడు, నిజాం సర్కార్ కు ఎదురొడ్డిన కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమంలో ఎంతో కీలక పాత్ర పోషించారన్నారు తెలంగాణ వాణిని, ప్రజల ఆకాంక్షలను మన్మోహన్ సింగ్, సోనియాగాంధీ లాంటి ఢిల్లీ పెద్దలకు వివరించి ఒప్పించిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని పేర్కొన్నారు వ్యక్తిగతంగా నాకు కూడా ఎంతో ఆత్మీయుడని, ఆయన తన రాజకీయ జీవితానికి ఆదర్శమని మధుయాష్కీ పేర్కొన్నారు అంత గొప్ప వ్యక్తి ఎదుటివారి పట్ల చాలా మర్యాదగా, మాట్లాడే వారన్నారు టీఆర్ఎస్ పార్టీ పుట్టినప్పుడు కనీసం గూడు కూడా లేదు అని తన ఇంటినే పార్టీ కార్యాలయంగా తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని పేర్కొన్నారు తెలంగాణ ఉద్యమానికి ఆయన ఇంటిని ఇచ్చాడన్న అక్కసుతో అప్పటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఆయన ఇంటిని కూల్చివేసిందని గుర్తు చేశారు కొండా లక్ష్మణ్ బాపూజీ మరణిస్తే కిరణ్ కుమార్ రెడ్డి హాయంలో ఆయన అంతిమయాత్ర నిర్వహించుకునేందుకు కూడా సరైన సహకారం అందించలేదన్నారు కేవలం బలహీనవర్గాల చెందినవాడన్న కారణంతోటే ఆయన సమాధికి స్థలం కేటాయింపు, ఘాట్ ఏర్పాటు చేయలేదని విమర్శించారు తెలంగాణ ఉద్యమంలో ప్రజల కోసం నిలబడ్డ బలహీన వర్గాల ప్రజలకు ఇప్పటికీ సరైన న్యాయం దక్కటం లేదన్నారు కేవలం అగ్రవర్ణాల వారికే వారు చనిపోతే ఎకరాల కొద్ది స్థలం ఇచ్చి గుర్తింపు ఇస్తున్నారని, బలహీన వర్గాల నేతలకు మాత్రం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా ఎదిగేందుకు బలహీనవర్గాలలో ఐక్యమత్యం ముఖ్యమని వివరించారు కార్యక్రమంలో మాజీ ఎంపీ గుండు సుధారాణి , మాజీ ఎమ్మెల్యే, మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి గారు, పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్ అధ్యక్షుడు ఉన్న గణేష్ నేత, దసరా మహిళా చైర్మన్ కౌకుట్ల రవితేజ, సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డం లక్ష్మీనారాయణ, ప్రతినిధులు నారని రవీందర్, జిల్లా జగన్నాథం, దోర్నాల చంద్రమౌళి , చిట్టిప్రోలు శ్రీనివాస్, సంఘం రమేష్ చేరుపల్లి ప్రభాకర్, కొండ బత్తుల శ్రీనివాస్ , కర్నాటి శ్రీనివాస్, కస్తూరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

### 22వ పద్మశాలి దసరా మేళ - 2024

# ఘనంగా నిర్వహణ

### ముఖ్యఅతిథి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి :** పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్లో హరిణి వనస్థలి జింకల పార్కులో ఘనంగా నిర్వహణ సభ అధ్యక్షతన పున్న గణేష్ నేత ఆధ్వర్యంలో ఉదయం 10:30 నుండి సాయంత్రం 6 గంటల వరకు అంగరంగ వైభవంగా అతిరధ మహారధుల మధ్యలో కార్యక్రమ నిర్వహణ ఈ కార్యక్రమం ఎల్బీనగర్ సర్కిల్లో ఉన్న పద్మశాలి ఆత్మీయ బంధువులు హాజరు ఆటపాటలతో మహిళలు ఉత్సాహాన్ని చూపించారు సభాస్థలి మీద పాటలతో ప్రజలను ఆకట్టుకునే విధంగా నిర్వహణ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ఏది తనంతట తానై దరికి చేరదు పోరాడితేనే దేనినైనా సాధించగలుగుతాము అప్పుడే అవకాశాలు పొందుతాము అని సభను ఉద్దేశించి మాట్లాడారు పలువురు వక్తలు మాట్లాడుతూ పద్మశాలీల హక్కులను సాధించాలంటే ఐకమత్యం ఎంతో అవసరం రాజకీయంగా అడుగులు వేసి రాజ్యాధికారాన్ని పొందినప్పుడే రాజ్యాంగం ప్రకారం మనకు రావలసిన హక్కులు అన్ని పొందుతాము స్థానిక సంస్థల్లో కూడా పోటీ చేసి సత్తా చాటాలి బీసీ కులగణన చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుకూలంగా ఉంది అని వాపోయారు కార్యక్రమ నిర్వహణకు వచ్చేసిన వారందరికీ భోజన కార్యక్రమాల నిర్వహణ ఏర్పాటు ఈ కార్యక్రమంలో మధు యాస్తి గౌడ్ మాజీ పార్లమెంటు సభ్యులు ఎల్ రమణ చైర్మన్ పద్మశాలి దసరా మేళా కమిటీ కౌకుంట్ల రవితేజ నేత గౌరవ అధ్యక్షుడు వేముల రాము నేత (ప్రధాన కార్యదర్శి )గడ్డం లక్ష్మీనారాయణ నేత (మార్గదర్శకులు )సీత ఆంజనేయులు నేత (గౌరవ సలహాదారులు) బురుగు తులసి దాస్ నేత రాపోలు సుధాకర్ నేత ప్రధాన వక్తలు నల్లగొండ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ జెల్లా మార్కండేయులు బొమ్మ రఘురాం చింతా ప్రభాకర్ చిక్క శ్రీనివాస్ దోర్నాల శేషగిరి విజయేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మలేషియా తెలంగాణ అసోసియేషన్ దశాబ్ది ఉత్సవాలకి కేటీఆర్‌కి ఆహ్వానం

**హైదరాబాద్, అక్టోబర్ 20, నవ భూమి ప్రతినిధి:**మలేషియా తెలంగాణ అసోసియేషన్ 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో నిర్వహించనున్న దశాబ్ది ఉత్సవాలకు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని హాజరుకావాలని అసోసియేషన్ ఆహ్వానించింది. వచ్చే నెల నవంబర్ 9వ తేదీన మలేషియాలోని కౌలాలంపూర్ లో జరిగే ఈ దశాబ్ది ఉత్సవాలకి మలేషియాలోని తెలంగాణ వాసులు పెద్ద ఎత్తున హాజరవుతారని తెలిపింది. హైదరాబాద్ లో ని నంది నగర్ కేటీఆర్ నివాసంలో మలేషియా తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షులు తిరుపతి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం కేటీఆర్ కి ఆహ్వానం అందించారు. కేవలం మలేషియాలోని తెలంగాణ వాసులే కాకుండా అనేక దేశాల నుంచి ఈ ఉత్సవాలకు ప్రత్యేకంగా తెలంగాణ ప్రముఖులు హాజరు కానున్నారని కేటీఆర్ కి తెలియజేశారు. తెలంగాణ అసోసియేషన్ దశాబ్ది ఉత్సవాలకు ఆహ్వానించినందుకు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ వెళ్లిన ఏ దేశం వెళ్లిన తెలంగాణ ప్రాంతీయులు తెలంగాణ రాష్ట్రం పట్ల తెలంగాణ ప్రజల పట్ల ఉన్న అనుబంధాన్ని కొనసాగిస్తున్నారని కేటీఆర్ అన్నారు.గుర్తు చేశారు. మలేషియాలోనూ తెలంగాణ వాసులు తమకంటూ ఒక ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేసుకొని అనేక రకాల కార్యక్రమాల్లో తెలంగాణ గడ్డతో మమేకం కావడం పట్ల అభినందనలు తెలియజేశారు. ఈ ప్రస్థానంలో 10 సంవత్సరాల మైలురాయిని విజయవంతంగా పూర్తి చేసుకున్న మలేషియా తెలంగాణ అసోసియేషన్ కి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో బీఆర్ఎస్ నేతలు కార్తీక్ రెడ్డి, రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.

## కట్టమైసమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కొలను హనుమంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 20 :(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం 130 డివిజన్ సుభాష్ నగర్ మాజీ కౌన్సిలర్ రంగారావు కట్ట మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజల నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ,పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాలకృష్ణ, బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసిగరి శ్రీనివాస్, బి -బ్లాక్ ప్రెసిడెంట్ మైసిగారి శ్రీనివాస్ రెడ్డి, కుత్బుల్లాపూర్ మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వర రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవిజే జేమ్స్, సిద్దనోళ్ల సంజీవరెడ్డి, 130 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమన్న గారి శ్రీధర్ రెడ్డి, హరికిరణ్, భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాజు చారి, గఫ్ఫార్ ,అక్బర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## గేమ్ టైం బాక్స్ క్రికెట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న: టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 20: (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంసూరారం డివిజన్ లోని లిఅఖిల్ ముదిరాజ్ , క్రాంతి కుమార్ లా గేమ్ టైం క్రికెట్ బాక్స్ ఓపెనింగ్‌లి కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి గారు మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కట్టమైసమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కౌన్సిలర్ రంగారావు



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 20(నవభూమి ప్రతినిధి)** కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్ రంగారావు కట్ట మైసమ్మ తల్లి దగ్గర మొక్కు సమర్పించుకున్న సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగినది.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్వి మీటింగ్ విజయవంతం చెయ్యండి: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్వి వైస్ ప్రెసిడెంట్ కొర్ర ప్రవీణ్ నాయక్

**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 20 :(నవభూమి ప్రతినిధి)** బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ.కేటిఆర్ ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు , ఏమ్మెల్యే కేపీ వివేకానంద , బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస గార్ల సూచనల మేరకు తేదీ: 22.10.2024, మంగళవారం,సమయం: ఉదయం 10:00 గంటలకు దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మలోని జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గమున్సిపల్,మండల్,డివిజన్,గ్రామ స్థాయి బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం ముఖ్య నాయకుల సమావేశం. ముఖ్య అతిథిగా బీఆర్ఎస్వి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శంభీపూర్ క్రిష్ణ హాజరవుతారు. కావున దయచేసి విద్యార్థి విభాగం నాయకులు పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.

## డిఎస్సీ ఫలితాలలల్లో సత్తా చాటిన మేడ్చల్ పట్టణ వాసి మన్నె శ్రీకాంత్ యాదవ్‌ను సన్మానించిన కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ..!





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :**మేడ్చల్ జిల్లా కేంద్రంలోని మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డుకు చెందిన మన్నె మల్లేష్ యాదవ్ కుమారుడు డిఎస్సీ ఫలితాలలల్లో మేడ్చల్ జిల్లా స్థాయిలో 5వ ర్యాంకు సాధించిన మన్నె శ్రీకాంత్ యాదవ్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి స్వీట్ తినిపించి ఆత్మీయ శుభాకాంక్షలు తెలియజేసిన మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ ఈ సందర్భంగా కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలో నిరుద్యోగులను కాపాడుకోవాలని డిఎస్సీ ఫలితాలు విడుదల చేసి అనేక మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి పేదలకు విద్యను అందించే లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లు నిర్మిస్తున్నారని, పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆలోచించే ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఎన్ ఎస్ యూ ఐ కార్యదర్శి లవంగు రాకేష్ వంజరి, మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ, యువ నాయకులు సాయి కిరణ్, మొగిలిపల్లి సుప్రీత్ గుప్తా, కొడే సాయినాథ్ కురుమ మేడ్చల్ పట్టణ పుర ప్రముఖులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లాలో కొనసాగుతున్న సీఎం కప్ 2024 టార్చ్ రిలే ర్యాలీలో టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి





**ఖైరతాబాద్, అక్టోబరు 20 (నవభూమి ప్రతినిధి):**రంగారెడ్డి జిల్లాలో కొనసాగుతున్న సీఎం కప్ 2024 టార్చ్ రిలే ర్యాలీలో టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ శ్రీ...మధు యాష్కి గౌడ్ మరియు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి తో కలిసి పాల్గొన్న తెలంగాణ రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ.. మల్ రెడ్డి రాంరెడ్డి ఐ.జి రమేష్ రెడ్డి కార్యక్రమంలోగడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధు సూదన్ రెడ్డి, డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, సత్యనారాయణ, నరసింహ యాదవ్, కిషోర్ గౌడ్, మంజుల రెడ్డి, వెంకటేష్ యాదవ్, గణేష్, రామకృష్ణ, కిరణ్, బద్రి, శివ, అరుణ్, జిబి గౌడ్, శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవం





**ఖైరతాబాద్, అక్టోబరు 20 (నవభూమి ప్రతినిధి):**రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవంఅయిజలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవ వేడుకలు నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ ప్రారంభం చేసి 100 సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గౌరీ ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి ఇంటి నుండి ఒక స్వయం సేవక్ తయారి కావాలన్నారు. దేశ అభివృద్ధికి ప్రతి పౌరుడు కృషి చేయాలని, ఒక మంచి పౌరుడు దేశ అభివృద్ధికి ఎంతో సేవ చేస్తాడని పేర్కొన్నారు.

# బౌద్ధానికి, బ్రాహ్మణివాదానికి మధ్య జరిగిన సంఘర్షణే

# ఈ భారత దేశ చరిత్ర: బోధిసత్వ డా.బాబాసాహెబ్ అంబేడ్కర్







**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :**ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 184వవారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ రోజు ముఖ్యఅతిథిగా ఎం ఫరూక్ (అధ్యక్షుడు, మైనార్టీ సెల్, కాంగ్రెస్ పార్టీ, ఘట్ కేసర్ మున్సిపాలిటీ) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఫరూక్ మాట్లాడుతూ... ఈ కార్యక్రమం లో అందరిని భాగస్వామ్యులను చేస్తున్న ప్రబుద్ధ భారత్ ప్రతినిధులుని అభినందించారు, చిన్నప్పటి నుంచి అంటరానితనం అస్పృశ్యత అనుభవించి ఈరోజు భారత దేశానికి దశ దిశ చూపిన వ్యక్తి డా.బాబాసాహెబ్ అంబెద్కర్. డా.బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రచనలు ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా మారాయి. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్లడానికి నేను కూడా నాకు తోచిన సహాయ సహకారాలు చేస్తానని తెలియజేస్తున్నాను. మన ఘట్ కేసర్ లోని యువత ఇలాంటి కార్యక్రమం లో చేపట్టటం చాల సంతోషకరమని చెప్పారు. మహనీయుల జీవిత చరిత్రలను యువకులు అందరు తెలుసుకొని వాలా ఆశయ సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఇలా ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. బోధిసత్వ డా.బాబాసాహెబ్ అంబెద్కర్ గారు 14 అక్టోబర్ 1956 నాడు బౌద్ధమతం స్వీకరించిరు, నేటికీ 68 సంవత్సరాలు గడిచిన సందర్బంగా ఈరోజు అంబెద్కర్ ఆ రోజు బౌద్ధమతం గురుంచి చేపిన మాటలు గుర్తుచేశారు జి.సచిన్. విముక్తిలేదని తెలిసికొని అస్పృశ్యతా నిర్మూలనకు, పీడిత ప్రజావిముక్తికి పోరాటం ప్రారంభించాడు. ఎన్నో విజయాలను, ఎన్నో అపజయాల్నిగూడా ఎదుర్కొన్నాడు. మీరు సాధించదలచుకొన్న ధ్యేయం పట్ల పూర్తి విశ్వాసంతో పనిచేయాలి. పవిత్రమైన ఆశయం కోసం సాగించే పోరాటం చాలా వుత్కృష్టమైనది. నిమ్నజాతుల దాస్య విముక్తి కోసం నిరంతర పోరాటం సాగించేవారికి అంతిమ విజయం తప్పదు. ఎన్ని కష్టాలకైనా, నష్టాలకైనా, నిందలకైన, నిష్టురాలకైన భరించి ముందుకు సాగిపోయేవారు ధన్యులు. అంతిమ విజయంతో వారి జీవితం చరితార్ధమౌతుంది, ఇది నిమ్న జాతీయ దాస్య విముక్తి కోసం పోరాడే కార్యకర్తలకు డా.అంబేడ్కర్ యిచ్చిన సందేశం. నిమ్న జాతీయుడు హిందూ మతంలో వున్నంతకాలమూ తాను నిమ్నజాతుల అనర్ధాలకన్నింటికీ హిందూ మతమే కారణం. వర్ణవ్యవస్థ లేనిదే పంచమకులస్థుణ్ణని జెప్పుకోకతప్పదు. నిమ్న జాతీయుడు పంచమ కులస్థుడిగా ఉన్నంత కాలం తనకు సాంఘిక, ఆర్థిక, రాజకీయ సమస్యల్నుండి విముక్తి రాదు. నిమ్నజాతీయుల భౌతికాభివృద్ధితో బాటు మనో వికాసానికి, వ్యక్తి పరిపూర్ణతకు దోహదం గల్పించగల్గేది బౌద్ధమతమొక్కటే. 1955 వ సంవత్సరారంభంలో జరిగిన బౌద్ధ ప్రతినిధి మహాసభలో డా.అంబేడ్కర్ ప్రసంగిస్తూ తాను త్వరలో బౌద్ధమతం స్వీకరించనున్నట్లు ప్రకటించాడు. డా.అంబేడ్కర్ తన అనుయాయులతో బౌద్ధమతం స్వీకరించినట్లయితే ఆ తర్వాత వారి మత కార్యక్రమాలకయ్యే ఖర్చంతా భరించేందుకు జపాన్ ప్రభుత్వ రాయభారి డా?అంబేడ్కర్ను దర్శించి బౌద్ధమత స్వీకారం జేయనున్న వారి కోసం జపాన్ బౌద్ధభిక్షువుల్ని సైతం పంపేందుకు తన ప్రభుత్వం సిద్ధంగా వున్నట్లు తెలియజేశాడు. భారతీయ బౌద్ధ చరిత్రలో అత్యంత ప్రాధాన్యత వహించిన నాగపూర్ పట్టణంలోనే బౌద్ధమత స్వీకారం జరగాలన్న అభిప్రాయాన్ని డా?అంబేడ్కర్ వెలిబుచ్చిందే తడవుగా నాగపూర్లోని బౌద్ధ మహాజనసభ ఆధ్వర్యంలో అన్నీ ఏర్పాట్లు మొదలైనవి. నాగపూర్ పట్టణానికి పరిసర ప్రాంతమైన మాతాకచేరి అనే ప్రాంతం వద్ద వంద ఎకరాల విస్తీర్ణం గల విశాల మైదానం బౌద్ధమత స్వీకారాని కనువైన ప్రదేశంగా నిర్ణయించబడింది . వివిధ ప్రాంతాల నుండి ఆ ప్రదేశానికి జేరుకొనే లక్షలాది ప్రజానీకానిగ్గాను అప్పటికప్పుడే రోడ్లు, ఎలక్ట్రిక్ స్థంభాలు, మంచి నీటి గొట్టాలు, హొటళ్ళు, వసతి గుడారాలు ఏర్పాటు జేయబడ్డవి. 1956 మే నెలలో బ్రిటిష్ రేడియో ప్రసార కేంద్రం (బి బి సి) వారేర్పాటు జేసిన ప్రత్యేక కార్యక్రమంలో డా.అంబేడ్కర్ పాల్గొంటూ " బౌద్ధమతం దాని విశిష్టత అన అంశంపై అనర్గళంగా వుపన్యసించాడు . తాను ప్రాణప్రదంగా యెంచి రచించిన "బుద్ధ అండ్ హిస్ ధమ్మ"(బుద్ధుడు , బౌద్ధ ధర్మము) అన్న గ్రంధాన్ని తానే స్వయంగా ప్రత్యేక పద్ధతుల్లో ప్రచురించి వెలుగులోనికి తేవాలని కలలు గనేవాడు. రానున్న విజయదశమి (అక్టోబరు 14వతేదీ) రోజున నేను బౌద్ధమతం స్వీకరించనున్నాను . యూదుల దాస్యవిముక్తికై మోజస్ తన సర్వస్వాన్ని త్యజించి పోరాడినట్టుగానే, నేనూ నా జాతీయుల సర్వతోముఖాభివృద్ధికై యింతకాలం పోరాడాను. నా పైన, నా వుద్యమంపైన విశ్వాసమున్న నా ప్రజలంతా ధర్మచక్ర ప్రవర్తనోద్యమంలో గూడా తప్పక పాల్గొంటార"ని ప్రకటించాడు. 1956 అక్టోబర్ మొదటి వారం నుండే మహారాష్ట్రంలోని నాల్గు చెరగుల నుండి నిమ్న జాతీయులు పంచరంగుల జెండాలతో జట్లుజట్లుగా బయల్దేరి " భగవాన్ బుద్ధకి జై " , "బాబా బాబాసాహెబ్ జై" అని నినాదాలిస్తూ నాగపూర్ జేరుకోవడం ప్రారంభించారు. మంచినీటి కుళాయిలు, హొటళ్ళు, గ్రంథ విక్రయశాలలు యిత్యాది ఏర్పాట్లతో దీక్షా లక్షలాది ప్రజానీకంతోను, వందలాది గుడారాలతోను, విశాలమైన రోడ్లు, ఎలక్ట్రిక్ దీపాలు, మైదానం ఒక ప్రత్యేక పట్టణంగా తయారైంది. ఆ దీక్షా ప్రదేశంలో క్రమశిక్షణ, శాంతి రక్షణ బాధ్యత సమతా సైనికదళానికి జెందిన పద్నాలుగు వందలమంది సుశిక్షితులైన వాలంటీర్ల కప్పగించబడింది. 1956 అక్టోబర్ 13 వ తేదీన డా.అంబేడ్కర్ కుటుంబ సమేతంగా ఢిల్లీ నుండి బయల్దేరి నాగపూర్ జేరుకున్నాడు. "నిమ్న జాతులుగా మాకివ్వబడుతున్న కొద్దిపాటి సౌకర్యాలకోసమే మేము హిందు మతానికి కట్టుబడి అస్పృశ్యులుగా పరిగణించబడేందుకు సిద్ధంగా లేము. సంపూర్ణ మానవత్వం సాధించేందుకై మేము పోరాడుతున్నాము. నేను హిందుమతాన్ని వదలివేస్తానని 1935 వ సంవత్సరంలోనే ప్రకటించాను. అన్యమత స్వీకారం విషయంలో భారతదేశంలోని మతాల్లో వుత్కృష్టమైనదాన్ని, భారతీయ సంస్కృతికి ప్రతిబింబమైన మతాన్నే స్వీకరిస్తానని గూడ లోగడ ప్రకటించాను. రేపటి ధర్మదీక్షా కార్యక్రమంలో లక్షలాది నిమ్నజాతీయులు పాల్గొంటారు. ఇది రేపటితో ఆగదు, ఒకదాని తర్వాత మరొకటిగా దేశవ్యాప్తంగా ధర్మదీక్షా కార్యక్రమాలే ఏర్పాటవుతాయి. ఆత్మగౌరవం గల నిమ్నజాతీయులంతా హిందూ మతాన్ని వదలివేసి బౌద్ధమతాన్ని తప్పక స్వీకరిస్తారు. అగ్రవర్ణాల వారు సైతం బౌద్ధమతాన్ని స్వీకరించే తరుణం తప్పక వస్తుంది. ఆఖరున బ్రాహ్మణ కులాల వారు గూడ బౌద్ధమతం స్వీకరిస్తారు. ఆనాటికి హిందూమతం నామరూపాలు లేకుండా అదృశ్యమైపోతుంది. విద్యావిహీనులైన నా ప్రజల్లో ప్రస్తుతం జాతీయమైన వికాసం చాలా తక్కువగా వుండవచ్చు . కాని భవిష్యత్తులో వారు బౌద్ధమత సిద్ధాంతాలను క్షుణ్ణంగా అవగాహన జేసికొని ఆచరణలో తదితరులకు మార్గదర్శకులయ్యేలా నేనే స్వయంగా వారిని తయారుజేస్తాన"ని గూడ డా.అంబేడ్కర్ ఆనాటి పత్రికా ప్రతినిధుల ప్రత్యేక సమావేశంలో విశదం జేయబడింది. అక్టోబరు 14 వ తేదీన తెల్లవారుఝామునే డా.అంబేడ్కర్ నిద్రలేచి స్నానాదిక క్రియలు పూర్తిజేశాడు. తెల్లని సిల్కు ధోవతి లాల్చీ ధరించి కుటుంబ సమేతంగా దీక్షాభూమికి బయల్దేరాడు. అప్పటికే దీక్షాభూమి లక్షలాది ప్రజానీకంతో క్రిక్కిరిసిపోయింది. "బుద్ధ భగవానికి జై, బాబాసాహెబ్కి జై" అనే నినాదాలతో దీక్షాభూమి ప్రతిధ్వనించి పోతుండగా డా?అంబేడ్కర్, సబితా అంబేడ్కర్, కుమారుడు యశ్వంతరావ్, అన్న కుమారుడు ముకుందరావ్ సభావేదిక పైకి వచ్చారు. సభావేదిక మీద బుద్ధుని కాంస్య విగ్రహం ప్రతిష్టించబడింది. ఉదయం 9.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమైంది. ఆ తర్వాత ఎనభై మూడు ఏళ్ళ వృద్ధుడైన మహాస్థవీర్ చంద్రమణి భిక్షువు మైక్ ద్వారా డా?అంబేడ్కర్ చేత, అక్కడ హాజరైన ఐదు లక్షలమంది ప్రజల చేత త్రిచరణ, పంచశీల, అష్టాంగ మార్గసూత్రాలను పలికించాడు. డా?అంబేడ్కర్ నిమ్న జాతీయుల కోసమై ప్రత్యేకంగా తయారుజేసిన యిరవై రెండు సూత్రాలను గూడ పలికించిన మీదట డా?అంబేడ్కర్ తామరపుష్పాలతోను, జయజయ ధ్వానాలతోను దిక్కులు పిక్కటిల్లుతుండగా ధర్మచక్రప్రవర్తనా కార్యక్రమం పూర్తైంది. భవిష్యత్తులో మనమింకా చాలా ధర్మదీక్షా కార్యక్రమాలు నిర్వర్తించాల్సి వుంది . ప్రతీదఫా బౌద్ధబిక్షువులే రావాలంటే సాధ్యంగాకపోవచ్చు. అందుగ్గాను మనం ప్రత్యేక ఆచార్య వర్గాన్ని (మిషనరీ) ఏర్పాటు చేసికోవలసి వుంది . భవిష్యత్తులో పందొమ్మిదవ ప్రకరణము సోదర మనం సాగించనున్న ధర్మచక్ర వర్తనోద్యమానికి లక్షలాది రూపాయల. కాని ప్రతి నిమ్నజాతీయుడు తన వార్షికాదాయంలో 5వ శాతాన్ని యీ బౌద్ధ ధర్మ బౌద్ధసంఘాలు, విదేశ బౌద్ధసంఘాలు యీ విషయంలో సహాయపడితే మంచిదే, కార్యక్రమ నిర్వహణకై త్యాగం జేయగల్గితే ఆ నిధితో మన దేశంలోని కార్యక్రమాలకే గాక విదేశాల్లో సైతం బౌద్ధమతం వ్యాపింపజేసేందుకై మనం ప్రయత్నించవచ్చు. వీరి కందరకి డా?అంబేడ్కర్ అక్టోబర్ 15 వ తేదీన అదే స్థలంలో ధర్మదీక్ష యిచ్చాడు. కేవలం తిండితోనే మానవుడు జీవించలేడు, మనోవికాసానికి, జీవిత సార్ధకతకు మతం చాలా అవసరం. అందుకే లక్షలాది నిమ్నజాతీయులు బౌద్ధమతం స్వీకరించారని జెప్పాడు అని అరుణ్ కుమార్ వారి జీవిత చరిత్ర తెలియజేసారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఎం.అరుణ్ కుమార్.ఈ రోజు సూక్తి జి.సచిన్ చెప్పారు : ప్రపంచ చరిత్రలో నేను ప్రపంచంలోని అన్ని మతాలను చాలాకాలం అధ్యయనం చేసాను. చివరగా నేను బౌద్ధమతంలో మాత్రమే మానవ విలువలు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయాన్ని కనుగొన్నాను. అందుకే నేను బుద్ధుడిని ఆశ్రయించాను. అత్యంత జ్ఞానోదయమైన బుద్ధుడు నాకు గురువు అని భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాటలు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బండారి రాందాస్(అధ్యక్షులు. అంబేడేకర్ యువజన సంఘం, ఈడబ్లుఎస్ కాలనీ), కట్కూరి నర్సింగ్ రావు, కె.సత్యం, మీసాల రాజేష్ కుమార్ (అధ్యక్షులు, ఎస్సి సెల్, బిఆర్ఎస్ పార్టీ, పోచారం మున్సిపాలిటీ), బాలనగరం గణేష్ గౌడ్, వై.వెంకటేశ్వర్ రావు, సి.నిఖిల్, ఇ.విష్ణు, జి.సచిన్, ప్రవీణ్, జె.అఖిల్, వివేక్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.బౌద్ధానికి, బ్రాహ్మణివాదానికి మధ్య జరిగిన సంఘర్షణే ఈ భారత దేశ చరిత్ర. – బోధిసత్వ డా.బాబాసాహెబ్ అంబెద్కర్. ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 184వవారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ రోజు ముఖ్యఅతిథిగా ఎం. ఫరూక్ (అధ్యక్షుడు, మైనార్టీ సెల్, కాంగ్రెస్ పార్టీ, ఘట్కేసర్ మున్సిపాలిటీ) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఫరూక్ మాట్లాడుతూ... ఈ కార్యక్రమం లో అందరిని భాగస్వామ్యులను చేస్తున్న ప్రబుద్ధ భారత్ ప్రతినిధులుని అభినందించారు, చిన్నప్పటి నుంచి అంటరానితనం అస్పృశ్యత అనుభవించి ఈరోజు భారత దేశానికి దశ దిశ చూపిన వ్యక్తి డా.బాబాసాహెబ్ అంబెద్కర్. డా.బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రచనలు ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా మారాయి. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్లడానికి నేను కూడా నాకు తోచిన సహాయ సహకారాలు చేస్తానని తెలియజేస్తున్నాను. మన ఘట్ కేసర్ లోని యువత ఇలాంటి కార్యక్రమం లో చేపట్టటం చాల సంతోషకరమని చెప్పారు. మహనీయుల జీవిత చరిత్రలను యువకులు అందరు తెలుసుకొని వాలా ఆశయ సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఇలా ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. బోధిసత్వ డా.బాబాసాహెబ్ అంబెద్కర్ గారు 14 అక్టోబర్ 1956 నాడు బౌద్ధమతం స్వీకరించిరు, నేటికీ 68 సంవత్సరాలు గడిచిన సందర్బంగా ఈరోజు అంబెద్కర్ గారు ఆ రోజు బౌద్ధమతం గురుంచి చేపిన మాటలు గుర్తుచేశారు జి.సచిన్. విముక్తిలేదని తెలిసికొని అస్పృశ్యతా నిర్మూలనకు, పీడిత ప్రజావిముక్తికి పోరాటం ప్రారంభించాడు. ఎన్నో విజయాలను, ఎన్నో అపజయాల్నిగూడా ఎదుర్కొన్నాడు. మీరు సాధించదలచుకొన్న ధ్యేయం పట్ల పూర్తి విశ్వాసంతో పనిచేయాలి. పవిత్రమైన ఆశయం కోసం సాగించే పోరాటం చాలా వుత్కృష్టమైనది. నిమ్నజాతుల దాస్య విముక్తి కోసం నిరంతర పోరాటం సాగించేవారికి అంతిమ విజయం తప్పదు. ఎన్ని కష్టాలకైనా, నష్టాలకైనా, నిందలకైన, నిష్టురాలకైన భరించి ముందుకు సాగిపోయేవారు ధన్యులు. అంతిమ విజయంతో వారి జీవితం చరితార్ధమౌతుంది, ఇది నిమ్న జాతీయ దాస్య విముక్తి కోసం పోరాడే కార్యకర్తలకు డా.అంబేడ్కర్ యిచ్చిన సందేశం. నిమ్న జాతీయుడు హిందూ మతంలో వున్నంతకాలమూ తాను నిమ్నజాతుల అనర్ధాలకన్నింటికీ హిందూ మతమే కారణం. వర్ణవ్యవస్థ లేనిదే పంచమకులస్థుణ్ణని జెప్పుకోకతప్పదు. నిమ్న జాతీయుడు పంచమ కులస్థుడిగా ఉన్నంత కాలం తనకు సాంఘిక, ఆర్థిక, రాజకీయ సమస్యల్నుండి విముక్తి రాదు. నిమ్నజాతీయుల భౌతికాభివృద్ధితో బాటు మనో వికాసానికి, వ్యక్తి పరిపూర్ణతకు దోహదం గల్పించగల్గేది బౌద్ధమతమొక్కటే. 1955 వ సంవత్సరారంభంలో జరిగిన బౌద్ధ ప్రతినిధి మహాసభలో డా.అంబేడ్కర్ ప్రసంగిస్తూ తాను త్వరలో బౌద్ధమతం స్వీకరించనున్నట్లు ప్రకటించాడు. డా.అంబేడ్కర్ తన అనుయాయులతో బౌద్ధమతం స్వీకరించినట్లయితే ఆ తర్వాత వారి మత కార్యక్రమాలకయ్యే ఖర్చంతా భరించేందుకు జపాన్ ప్రభుత్వ రాయభారి డా/.అంబేడ్కర్ను దర్శించి బౌద్ధమత స్వీకారం జేయనున్న వారి కోసం జపాన్ బౌద్ధభిక్షువుల్ని సైతం పంపేందుకు తన ప్రభుత్వం సిద్ధంగా వున్నట్లు తెలియజేశాడు.

# కనపడకుండా పోయిన బాలిక కథ సుఖాంతం

## 24 గంటలలోనే బాలికను సురక్షితంగా కాపాడిన పోలీసులు




**ఖైరతాబాద్ అక్టోబరు 20 (నవభూమి ప్రతినిధి):** తిరుపతి జిల్లాలోనిన్న సాయంత్రం కనపడకుండా పోయిన బాలిక కథ సుఖాంతం24 గంటలలోనే బాలికను సురక్షితంగా కాపాడిన పోలీసులుఈస్ట్ సీఐ తన సిబ్బందితో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి, బాలిక ట్రైన్ లో సికింద్రాబాద్ కు వెళుతున్నట్లు గుర్తించారుతిరుపతి పోలీసుల సమాచారంతో ఆదోని కానిస్టేబుల్ బసవరాజు మరియు తిరుపతి ఈస్ట్ సిఐ గారి స్నేహితుడు బైరెడ్డి వారు ట్రైన్ లో సికింద్రాబాద్ వెళ్తున్న బాలికను గుర్తించి చేరదీసి, తిరుపతి పోలీసులకు అప్పగింత.తల్లిదండ్రులకు బాలికను క్షేమంగా అప్పగించిన తిరుపతి ఈస్ట్ పోలీసులు.పోలీసులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు.కేసును చాకచక్యంగా చేదించిన తిరుపతి ఈస్ట్ పోలీసు వారిని అభినందించిన జిల్లాఎస్పీశ్రీఎల్.సుబ్బరాయుడు ఐపిఎస్.,తిరుపతి కొర్లగుంట మారుతి నగర్ నివాసముండు ఒక బాలిక తప్పిపోయిందని పోలీస్ కమాండ్ కంట్రోల్ కి తల్లిదండ్రులు సమాచారమిచ్చారు కంట్రోల్ రూమ్ ద్వారా సమాచారం అందుకున్న ఈస్ట్ పోలీసు వారు వెంటనే స్పందించి బాలిక తల్లిదండ్రుల ద్వారా వారు ఇచ్చిన సమాచారంతో జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపిఎస్., గారి సూచనలతో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి గుత్తి, గుంతకల్ మధ్యలో రాయలసీమ ఎక్స్ప్రెస్ లో ప్రయాణిస్తున్న బాలికను అక్కడి స్థానిక పోలీసులు మరియు స్నేహితుల సహాయంతో ఈస్ట్ సీఐ గారి సూచనలు మేరకు గుర్తించి చేరదీసి తిరుపతి పోలిస్ వారికి సమాచారం అందించారు...వెంటనే దగ్గరలో ఉన్న ప్రత్యేక పోలిస్ బృందాలు అమ్మాయిని తీసుకువచ్చి సురక్షితంగా వారి తల్లిదండ్రులకు అప్పగించారుసమాచారం ఇచ్చిన వెంటనే స్పందించి 24 గంటల్లో బాలికను అప్పగించినందుకు వారి తల్లిదండ్రులు తిరుపతి పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకున్నారు..

# నవంబర్ 24న జరిగే మాలల సింహగర్జన

# సభను జయప్రదం చేయండి

**హైదరాబాద్, అక్టోబర్ 20, నవ భూమి ప్రతినిధి.** ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి బస్సు యాత్ర లో భాగంగా 6 వ రోజు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం గైని గంగారాం అధ్యక్షతన నిజామాబాద్ లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భవన్ లో జరిగింది ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా నవంబర్ 24 న హైదరాబాద్ లో జరిగే బారి బహిరంగ సభను జయప్రదం చేయటంతో పాటు మాలల కు వ్యతిరేకంగా జరుగుతున్న కుట్రలను గ్రామాలలో చర్చపెట్టి ప్రజలకు వివరించాలని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ చెన్నయ్య పిలుపునిచ్చారు ఈ బస్సు యాత్ర లో కో – చైర్మన్ లు తాళ్ళపెల్లి రవి, బూర్గుల వెంకటేశ్వర్లు గోపోజు రమేష్, నల్లాల కనకరాజు చెరుకు రాంచందర్ ఎరమల రాములు, కరణం కిషన్ ఏ



చెన్నకేశవులు.తదితరుల తో కలిసి చెన్నయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం లో అంటరాని కులాల అన్నింటినీ బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ ఒకచోట చేర్చి షెడ్యూల్డు కులాలు గా ఉండి ఐక్యంగా హక్కులు సాదించుకుంటూ కుల నిర్మూలన దిశగాలి లిపయనించాలని కోరుకుంటే మా సోదరుడు మంద కృష్ణ మాదిగ మనువాదుల సంకనెక్కి మనుధర్మ శాస్త్రం ప్రకారం మళ్ళీ మేము కులాలుగా విడిపోతామని పోరాటం చేస్తూనే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బుద్ధుడి మార్గం లో నడిచే మాలల నే మనువాదులని అంటున్నాడని చెన్నయ్య విమర్శించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వర్గీకరపై ఉన్న ఆసక్తి తొందర, మీ మేనిఫెస్టోలో పెట్టిన దళిత డిక్లరేషన్, సంక్షేమ అభివృద్ధి పథకాల అమలు పై ఎందుకు లేదని , కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం లోకి రావాలని కష్టపడ్డ మాలలకు నామినేటెడ్ పోస్టులలో కూడా అన్యాయం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల పై ఉన్న ద్వేషాన్ని విడనాడాలని చెన్నయ్య కోరారు ఈ సమావేశంలో ఎ నాగరాజు, ఎల్లం, మోహన్ రావు, విజయ్, జైపాల్ స్వామీదాస్, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు యువకుల రిమాండ్

**యాచారం–నవభూమి:** అక్రమంగా డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు యువకులను హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీసులు అరెస్టు చేసి ఆదివారం రిమాండ్‌కు తరలించారు. దీనికి సంబంధించి సీఐ కృష్ణంరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజస్థాన్‌కు చెందిన సురేష్‌కుమార్, దినేష్‌కుమార్, సునీల్‌కుమార్ గత కొంతకాలంగా నగరంలోని నాదర్‌గుల్‌లో నివాసముంటున్నారు. నిషేదిత డ్రగ్స్‌ను అధిక ధరలకు విక్రయిస్తూ లాభాలను గడిస్తున్నారు.

హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కందుకూరు మండలం బేగరికంచె సమీపంలోని అమెజాన్ కంపెనీలో పనిచేస్తున్న లేబర్‌కు ముగ్గురు యువకులు డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు పక్కా సమాచారం అందుకున్న పోలీసులు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి నిషేధిత డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి ముగ్గరిని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఎవరైనా డ్రగ్స్ సరఫరా చేసినా, విక్రయించినా, స్వీకరించినా క్రిమినల్ కేసులను నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు.

# డైవర్షన్ గ్యాంగ్ హల్‌చల్

**మేడ్చల్–మల్కాజిగిరి–నవభూమి:** మల్కాజిగిరిలో అటెన్షన్ డైవర్షన్ గ్యాంగ్ హల్‌చల్ చేసింది. దృష్టి మరల్చి మొబైల్ ఫోన్‌లు చోరీ చేసిన ఘటనలు కలకలం రేపాయి. ఆదివారం ఉదయం (అక్టోబర్ 20, 2024) ఆనంద్ బాగ్?లో పాల కోసం వెళ్లిన వ్యక్తి వద్ద నుంచి అందరూ చూస్తుండగానే దర్జాగా పాకెట్‌లో నుంచి దుండగులు ఫోన్ కొట్టేసి జంప్ అయిపోయారు. ఈస్ట్ ఆనంద్ బాగ్‌లోని మార్కెట్‌కు వెళ్లిన మరో వ్యక్తి వద్ద నుంచి కూడా మొబైల్ చోరీ చేశారు. మొత్తం రెండు చోట్ల ఇద్దరు వ్యక్తుల వద్ద నుంచి మొబైల్ ఫోన్లు కొట్టేసినట్లు తెలిసింది.ఈ అటెన్షన్ డైవర్షన్ గ్యాంగ్ ఒక పక్కా ప్లాన్ ప్రకారం మొబైల్స్ కొట్టేస్తున్నారు. ‘ నీ డబ్బులు కింద పడ్డాయి’ అని చెప్పి ఆ వ్యక్తి దృష్టి మరల్చి జేబులో ఉన్న మొబైల్ ఫోన్లు చోరీ చేశారు. అప్పటికే బండి స్టార్ట్ చేసి ఇద్దరు యువకులు వెయిటింగ్?లో ఉండగా వారి బండిపై ఎక్కి నిందితుడు పరారైనట్లు బాధితుడు మల్కాజిగిరి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీసీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు విచారణ జరుపుతున్నారు. హైదరాబాద్ నగరంలో అపరిచితుల వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

**రెండేళ్ల క్రితం కూడా ఇలానే..** 2022లో తక్కువ ధరకు గోల్డ్‌అమ్మకాల పేరుతో అరకోటికి పైగా కొట్టేసిన అంతర్రాష్ట్ర అటెన్షన్ డైవర్షన్ గ్యాంగ్‌ను రాచకొండ పోలీసులు అప్పట్లో అరెస్టు చేశారు. ఆ ఘటన ఏంటంటే.. విద్యానగర్‌లో ఉంటున్న మహేశ్(35) రియల్‌ఎస్టేట్ బ్రోకర్. సరూర్‌నగం ‾లో ఉంటున్న వ్యాపారి, రియల్‌ఎస్టేట్ బ్రోకర్ తాళ్లూరి వెంకటేశ్వర రావుతో మహేశ్‌కు పరిచయం ఉంది. తనకు పరిచయం ఉన్న వ్యక్తుల వద్ద 1.5కిలోల బంగారం ఉందని, తక్కువ ధరకు అమ్మేందుకు సిద్ధంగా ఉన్నారని వెంకటేశ్వరరావుకు మహేశ్ చెప్పాడు. బంగారం కొనాలనుకుంటే రూ.60 లక్షలు సిద్ధం చేసుకోవాలన్నాడు. మహేశ్ మాటలు నమ్మిన వెంకటేశ్వరరావు 1.5 కిలోల బంగారం కొనడానికి రూ. 60 లక్షలు ఏర్పాటు చేశాడు.ఆ తర్వాత ఒకరోజు వెంకటేశ్వరరావుకు మహేశ్ ఫోన్ చేసి దిల్‌సుఖ్‌నగర్ మెట్రో స్టేషన్ వద్ద కలుస్తానని చెప్పాడు. అదే రోజు సాయంత్రం 3 గంటలకు మళ్లీ ఫోన్ చేసి 1.5 కిలోల బంగారంతో కనకరాజు, ప్రసన్న అనే ఇద్దరు వ్యక్తులను ఇంటికి పంపిస్తున్నట్టు చెప్పాడు.

# జర్నలిస్టుల పక్షాన పోరాడే సంఘం టీడబ్ల్యూజేఎఫ్

- రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య
- టీడబ్ల్యూజేఎఫ్ చేరిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జర్నలిస్టులు

**హైదరాబాద్,అక్టోబర్ 20, నవభూమి ప్రతినిధి.** సమాజంలో భాధ్యత గల పౌరులుగా జర్నలిస్టులు వృత్తి ధర్మాన్ని పాటిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య కోరారు. అదే సమయంలో జర్నలిస్టులపై జరిగే దాడులను ఐక్యంగా ఎదుర్కొంటూ హక్కుల కోసం జాగ్రుతమై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం జెన్నారంలోని పీఆర్ టీయూ భవన్ లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సభ్యత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ప్రత్యామ్నాయ యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూనే, జనం సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్యంలో ప్రధాన భూమిక పోషిస్తున్న జర్నలిస్టులు తమ హక్కుల కోసం సంఘటితంగా ఉండాలని అన్నారు. నిరంతర అధ్యయనం, ప్రజా సమస్యలపై కథనాలు అందిస్తూ సమాజంలో తమకంటూ స్థానం పొందాలని ఆయన సూచించారు.రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు పదేళ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉన్నాయని, గత ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేశాయని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను ఇప్పటికే కొత్త ప్రభుత్వానికి విన్నవించామని, ప్రభుత్వం ఏర్పడి పది మాసాలు గడిచినా ఇంత వరకు పరిష్కారం కోసం





ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, పెన్షన్ స్కీం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఫెడరేషన్ పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్న ఇతర జర్నలిస్టు సంఘాలకు ప్రత్యామ్నాయం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ అని, జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం ఇదేనని అన్నారు. కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రభుత్వంలో పదవులు పొంది పాలకులకు తలొగ్గుతూ జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తున్నాయని, పదవులు, పైరవీల కోసం జర్నలిస్టులను పావులుగా వాడుకుంటున్నారని విమర్శించారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తిచేసి హక్కుల సాధన కోసం పోరాటానికి సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. సీనియర్ జర్నలిస్టు మధు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్ గుడిగ రఘు, కోశాధికారి ఆర్. వెంకటేశ్వర్లు, కార్యదర్శులు తన్నీరు శ్రీనివాస్, బిక్షపతి, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు తొట్ల మల్లేశ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.